

'వేట' అనగానే తుపాకులు, జాతి కుక్కలు ఉంటాయన్న సరదాతో మీరిది చదవటం మొదలెడితే దెబ్బ తినేస్తారు. తరువాత రాసిన శాల్తీని తిట్టనూ వచ్చు. అందుకనే ముందుగానే సవినయంగా మనవి చేస్తున్నాను ఇది ఆ బాపతు కాదని.

**బస్సులో వేట :**

కనబడిన వారిగిల్లెన్ని నాలుగు, ఒక అరడజను తెలుగు శవాలు, మూడు ఇంగ్లీషు శవాలు కొనుక్కుని బస్సెక్కాడు ఒక సుబ్బారావు. వెళ్లబోయేది పల్లెటూరు—అక్కడ ఎంతగా రేడియో వంటి పదార్థం ఉన్నా, పొద్దుపోవడ మనేది చాలా కష్టసాధ్యమయిన పని. ఎన్నిసార్లు వాచి చూస్తున్నా ముళ్ళు పెద్దగా మారక, మన్ని హడలకొడతాయి. అది లోగడ అనుభవమయి ఉండటంవలన ఈసారి ముందుజాగ్రత్తగా నాలుగు రోజులకి సరిపడ్డ ఆహారాన్ని కొనేశాడు. బస్సెక్కి సీట్లో కూర్చున్నాక పక్కసీటు ఆసామీగారిని చూడగానే అసలు విషయం గుర్తుకొచ్చింది. భవిష్యత్తులోని నాలుగు రోజులని దృష్టిలో ఉంచుకొని వర్తమానాన్ని విస్మరించావు (బదర్ అంది ఆయనగారి చేతిలోని సిగరెట్టు!

ఇంతలోకే బస్సు జనంతో నిండిపోయింది. కండక్టరు టిక్కట్లు 'కోస్తున్నాడు'. ఇక నాలస్యం చేస్తే బస్సు బయలుదేరడం, తను పిచ్చెక్కిపోయి తాపీగా వెంట్రుకలు పీకి పక్కన పోసుకోవడం జరుగుతుందని గ్రహించినవాడై గభాలున పుస్తకాలన్నీ సీటులో పడేసి, కిందికి దూకి, కిళ్లీకొట్టు దగ్గరకు పరుగెత్తాడు సుబ్బారావు. ఒక పెట్టె కొనుక్కుని, నోట్లో ఒకటి పెట్టుకుని, పక్క పొడి వేసుకుని, ఒక్క దమ్ము పీల్చి, చుట్టూ చూసేసరికి ఆ లోకం అంతా అతి అందంగా కనిపించింది. "ఒహో! ప్రకృతి కడు అందమయినదే పాపం" అని ఆశ్చర్యపడి బస్సెక్కాడు. కాళ్ళు తొక్కుకుంటూ, తలో 'సారీ' పంచుతూ, సీటు దగ్గరకు పోయేసరికి అందులో ఒక పరంధామయ్యగారు కూర్చుని చుట్ట తాగుతూ "ఏమిటి కథ ?" అన్నట్లు చూశారు సుబ్బారావు వంక.

"ఇది నా సీటు !" అన్నాడు సాధ్యమైనంత ధైర్యంగా సుబ్బారావు.

"ఏమిటి గుర్తు ?" సూటిగా ప్రశ్నించారాయన; డిటెక్టివ్ నవలల్లో ఆఖరిసీనులోలా.

"మీరు ఒక్కసారి నిలబడితే చూపించగలను !"

"ఏందయ్యా నీ గోల, పేరు గాని రాసుకుపోయావా?" అంటూ నిలబడ్డా రాయన.

తెల్లబోయాడు సుబ్బారావు. అత నక్కడ పెట్టుకున్న నాలుగు రోజుల పుస్తకాలు కలికానికయినా లేవు.

"ఇక్కడ పుస్తకాలు పెట్టుకు వెళ్ళాను ...." అంటూ నసిగాడు.

ఇటువంటివాళ్ళని చాలామందిని చూశాను లేవోయ్ అన్నట్టు పెళ్లున నవ్వి "చూడు మిస్టరూ! పుస్తకాలు పెట్టుకు వెడతారా ఎక్కడన్నా—అవి పోగా, సీటు కూడా పోతుంది. చూడు, ఈ బస్సులో ఉన్న జనం చదివేది నీ పుస్తకాలే అనుకుంటా .... తరువాత వెళ్ళి ఆ ముందు సీట్లో కూర్చో—కుర్రాడివి. నేను పెద్దవాణ్ణి. లెగలేను" అన్నాడు.

ఒక్కసారి చుట్టూ కలయచూశాడు సుబ్బారావు — బస్సు ఆ చివర నుంచి ఈ చివర వరకూ చాలామంది చదవడంలో నిమగ్నులయి ఉన్నారు ... అప్పుపుచ్చుకుని ఎగకొట్టేవాడి పోజులో. దృష్టి పుస్తకంమీంచి మరల్చడంలేదు వీళ్ళు. క్షణకాలం పరిశీలనలో సుబ్బారావు తేల్చుకున్న దేమిటంటే ఎక్కువమంది చేతుల్లోని తన పుస్తకాలేనని.

బస్సులో కూడా పనికొస్తాయి కదా అనే ఆశతో కొనుక్కుంటే చివరికి ఒక్కటికూడా దక్కకుండా పోయింది. నిష్కర్షగా అడిగి తెలుసుకోవచ్చును.—కాని అలా అడిగినప్పుడు తిరిగి ఇందాక వీళ్ళు చూసే చూపు తలుచుకుని జడిసిపోయాడు సుబ్బారావు. అందుకే గోళ్ళు కొరుక్కుంటూ, ఎవరెవరి దగ్గర ఏయే పుస్తకా లున్నాయో ఆకళింపు చేసుకోసాగాడు. అందులో కూడా అతనికి కొంత మనశ్శాంతి కలిగించిన విషయం ఏమిటంటే ఇద్దరు అందమయిన అమ్మాయిల చేతుల్లో కూడా తన పుస్తకా లుండటం ! "ఫరవాలేదు, సంఘసేవ కూడా పురుషార్థాన్ని కలిగిస్తుందట" అని

సంతోషాన్ని తెచ్చుకున్నాడు.

ఖాళీగా దొరికిన శాస్త్రిని ఊరికే కూర్చో నీయడం సబబుగా కనబడలేదు పక్కసీటు పరంధామయ్యగారికి అందుకే సుబ్బారావుకి ప్రపంచ జ్ఞానం బోధించాలని నిశ్చయించుకున్నారు.

నెహ్రూ రాజనీతిజ్ఞతని గురించి వివరించారు. లుముంబా చావుకి కారణం వర్ణించి, అతన్ని గురించి జాలిపడాలి అన్నారు.

నీరయిపోయాడు సుబ్బారావు.

కాశ్మీరులో ఉన్ని తయారవుతోంది అన్నారాయన. అవునన్నాడు సుబ్బారావు. రాకెట్లు ఇండియాలో వేదకాలంలోనే ఉన్నట్లు ఆధారా లున్నాయి తెలుసా? అన్నా రాయన. తెలియదన్నాడు సుబ్బారావు.

ఆ రాకెట్లు ఈనాడే ఉంటే, చైనావాడిని నాశనం చేసేవాళ్లం ఈపాటికే అన్నారు.

ఆశ్చర్యపడి లేచాడు సుబ్బారావు — తను దిగవలసిన స్టాపింగ్ దగ్గర పడుతోందని గ్రహించినవాడై.

చాలా రోజులుగా దొరికిన ఒక్కడూ ఇలా తప్పించుకుపోవటం ఆయన కేమీ నచ్చినట్లు లేదు. "కూర్చోండి, ఇంకా చాలా దూరముంది .... ఇండియాలో ఆస్ట్రేలియా కూడా ఒకప్పుడు భాగమే తెలుసా ?" అన్నాడు. త నా విషయంపై ఒక పుస్తకం రాసి రుజువు చేయదల్చుకున్నాననీ కూడా ప్రకటించాడు.

ఇక సుబ్బారావు వినిపించుకో దలుచుకోలేదు. ఒక్కొక్కరి దగ్గరకు వెళ్లి పుస్తకాలు సేకరించుకునే ప్రయత్నంలో ఉన్నాడు.

"మాస్టారూ, దిగాలి నే నిక్కడ—పుస్తకం ఇస్తారా ?"

"ఇది మీదా ?" అని ప్రశ్నించి 'ఏమో, నాకయితే అనుమానంగానే ఉంది' అన్నట్లు మొహంపెట్టి, అయినా జాలితలచి ఇచ్చేస్తున్నట్లుగా నవ్వి, ఇచ్చి న్నారు ఒక్కొక్కరు.

"మాస్టారూ, మీ పే రేమిటో—ముర్రే జాతి ఆవుల్ని ఒక పాతిక తోలుకొచ్చి మీ ఊళ్లో పెడుతున్నాను. మీరు కొనండి" అని అరిచారు పరంధామయ్యగారు.

దిగవలసినచోటు వచ్చేసి బస్సు ఆగింది. కాని ఇంకా ఒకమ్మాయి చేతిలోని పుస్తకం చేరలేదు సుబ్బారావుకి. కొంచెం హుషారు పుంజుకుని దగ్గరకెళ్లి "ఏమండీ! పుస్తకం ఇస్తారా?" అన్నాడు.

పుస్తకం చదువుతున్న అమ్మడు హడలిపోయి తలెత్తి వెనక సీట్లో కూర్చున్న ఆయన్ని "చూడండి ఏమిటీ అబ్బాయి ?" అన్నట్లు చూసింది.

ఆయనగారు విశాలంగా నవ్వి "ఆయనదేట; ఇచ్చేయి" అన్నాడు.

ఆవిడ కొంచెం నిరుత్సాహ పడినట్లుంది. "అయితే ఒక్క క్షణం, హంతకుడు ఎవరో ...." అంటూనే మళ్లీ లైన్లమీద అటూ ఇటూ తిప్పసాగింది కళ్లు.

"మాస్టారూ! ఇదేమయినా ఎద్దుబండి అనుకున్నారా ?—దిగేదాకా ఆగేందుకు ?" హెచ్చరించాడు కండక్టరు.

సుబ్బారావు కాసేపు తటపటాయించి "పుస్తకం ఇస్తే, దిగాలండి !" అన్నాడు.

"ప్లీజ్ ఒక్క క్షణం ...."

"మాస్టారు దిగరు కాబోల్లే; రైట్!..." అరిచాడు కండక్టరు.


చివరిసారిగా అమ్మడివంక చూశాడు సుబ్బారావు. పుస్తకంమీద ఆశ వదులుకున్నాడు. గబగబ దిగసాగాడు.

"నేను ఆస్ట్రేలియా గురించి రాసే పుస్తకం మీకు పంపిస్తాను. అడ్రసు ఇవ్వండి" అని అడ్డుకున్నారు పరంధామయ్యగారు.

అప్పిచ్చినవాడిని తప్పించుకొనే ఒడుపుతో ఒక్క ఊపున కిందికి దూకాడు సుబ్బారావు. అతను దిగిందే తడవుగా బస్సు కదిలింది.

ఆఖరుసారిగా బస్సులోని పుస్తకం పుచ్చుకున్న

35–పేజీ చూడండి



**లలో సిరసిట్లు వస్తూ ఉంటవి. చేతిలోని ద్రవ్యం** అయిపోయిన పిమ్మట అవసరాలు పెరుగుతవి. అనుకోకుండా బంధుమిత్రులను గురించిన విచార వార్తలు తెలుస్తవి. స్వంత వృత్తి, ఉద్యోగాలలో ఏ మార్గంలోపోతే ఏమి చిక్కు వస్తుందోననే సందిగ్ధావస్థ ఏర్పడుతుంది. కుటుంబ పరిస్థితులు కొంతవరకు ప్రశాంతంగా ఉంటవి. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. చేతిలోని నీరు వదులుకుని వర్షంకోసం ఎదురు చూచినట్లుగా ఉంటుంది. వారాంతంలో వృత్తిలో అనుకూలత, ధనలాభము ఉంటవి. రాజీ పద్ధతిలో వ్యవహార పరిష్కారాలు చేసుకోగలుగుతారు.

* * *

**మకరం :**

**(ఉత్తిరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)**

మనస్సు నిలవక ఏదో ఒక ప్రయత్నం చేస్తూ ఉంటారు. కాని, సులభంగా బయటపడే అవకాశాలు తక్కువ. లాభవార్తలు మాత్రం తెలుస్తూ ఉంటవి. కుటుంబంలోనివారి అనారోగ్యాలవల్ల అశాంతి, ధన వ్యయము పెరుగుతవి. ఇంతకుముందు మీ బాధ్యత తీరిపోయిందనుకున్న పనులలో తిరిగి కొంత శ్రమ పడవలసివస్తుంది. దూరపు ప్రయాణాలవల్ల కార్యానుకూలత , ధనలాభము ఉంటవి. ఒకరికి వాగ్దానం చేయటం కాని, సలహా చెప్పటం కాని ఈ తరుణంలో మీకు ఎదురు తిరుగుతవి. కుటుంబంలో ఖర్చులు పెరుగుతున్నట్లు కనుపిస్తుంది. ఎదుటివారి మాటలలోని ఆంతర్యం గ్రహించుకొని ముందు జాగ్రత్తపడగలుగుతారు. ఆదాయం మందంగా కనుపిస్తుంది.

* * *

**కుంభం :**

**(ధనిష 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)**

ఈ వారం మీ వృత్తిలో ప్రత్యేకమైన అనుకూల లక్షణం కనుపించగలదు. రకరకాల మనుష్యుల పరిచయం లభిస్తుంది. మీ ఆలోచనలకు తోడు, మంచి సలహా లభిస్తుంది. రావలసిన ధనం చేతికి వస్తుంది. అనుకోకుండా వ్యవహారాలనుంచి బయటపడగలుగుతారు. దుబారా ఖర్చులను సంతోషంతో భరించగల అవకాశాలు వస్తవి. సంఘంలో కొంత ప్రతికూల వాతావరణాన్ని కల్పించగలవారు ఉంటారు. దైవానుగ్రహంవల్ల ఆ ఫలితం మీమీద కనుపించదు. మీ ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తర దిశనుంచి సంతోషవార్తలు తెలుస్తవి. ఇతరులపై అధికారం చెలాయించకుండా మంచితనంతో పను జరుపుకొనటం అవసరం. 13, 14 తేదిల విందులు, శుభవార్తలు.

* * *

**మీనం :**

**( పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.**

మీ సుఖానికి, శాంతికి కావలసిన పరిస్థితుల కల్పించుకొనే బాధ్యత మీ పైన పడుతుంది. మీ చేసే ప్రతి పని ముందు ముందు ఎదురు తి కుండా దూరదృష్టితో చేయటం అవసరం. తాత్కా కంగా వృత్తి, ధనాదాయము బాగుంటవి. అను కుండా క్రొత్తవారి పరిచయం లభిస్తుంది. వృత్తి అభివృద్ధి మార్గాలను గురించిన ఆలోచనలు వస్త ఆదాయం పెరిగినకొలదీ ఖర్చుకు మార్గం క పిస్తూ ఉంటుంది. పాత స్నేహితులతో తలవని తల పుగా పేచీలు రావచ్చు. ఇంతకుముందు ఏ వి యాలపైన ఎక్కువ ఆసక్తి చూపుతున్నారో, వా వల్ల అంత ఉపయోగం లేదనే భావం తోస్తుంది బంధువర్గంలో చికాకు కలుగుతుంది. 15, 16 17 తేదులలో ప్రయాణ సూచనలు, శుభవార్తల ధన లాభం.

---

అమ్మాయివంక చూద్దామని ప్రయత్నిస్తుంటే ఒకానొక శాల్తీ వచ్చి అతని ముఖంమీద తగిలి కింద పడింది. దాని వెనకనే "థాంక్సండి" అనే మాటలు మల్లెపూల మధ్యగా వచ్చి, కోపం పోగొట్టేశాయి.

పుస్తకాన్ని ఆప్యాయంగా తీసి దుమ్ము దులిపి ఆ అమ్మాయిని అంతగా ఆకట్టినది ఏమిటా అని ఆఖరి పేజీ తీశాడు. అందరూ టేబుల్ చుట్టూ కూర్చున్నప్పుడు డిటెక్టివ్ మోహన్ లేచి "హంతకుడు మనలోనే ఉండి ఇన్నాళ్ళుగా మన కళ్ళు కప్పాడు. ఇక అతని ఆటలు సాగవు. ఇప్పుడు ఇక్కడే ఈ గదిలోనే కూర్చుని ఉన్నాడు ...."

"పూర్తిచేయకుండా లాక్కునిఉంటే ఈ రోజు ఆవిడ నిద్రపోయేదికాదు—ఆయన్ని పోనిచ్చేది కాదు" అని నవ్వుకున్నాడు సుబ్బారావు.

* * *

మట్టి—రోడ్డుమీద నడుస్తున్నాడు సుబ్బారావు. అతనికి మాగజైన్లు కొనడమూ అలవాటే, ఇలా ఇబ్బందులు పడటమూ పరిపాటే ! అందుకనే అతనికి గతంలోని ఒక సంఘటన, ఈమధ్యనే ప్రారంభమై ప్రస్తుతం క్లయిమాక్సుకి వచ్చిన మరొకటి గుర్తురావడంలో ఆశ్చర్యంలేదు.

ఇళ్లదగ్గర వేట :

సుబ్బారావు—వాళ్లింటిప్రక్కన ఒకానొక అప్పారావుగా రున్నారు. ఉద్యోగం షుమారుదే అయినా ఒక ముప్ఫయి ఎకరాల—వాడికి ఉండవలసినంత పై రాబడి ఉంది. మంచి మాగాణి భూమిలాంటి రాబడికల పని మరి. కాని ఆయనకి తన సీటుని ఎలా సేద్యం చేయాలా, పంట ఎప్పటికా యేడు ఎలా పెంచాలా అనే ధ్యాస తప్ప మరొకటి తల కెక్కేది కాదు. అది అంతటితో పోతే, సుబ్బారావుకి అప్పారావుగారి ఉనికి పట్టేదికాదు. కాని

## వేట

32-వ పేజీ తరువాయి

అప్పారావుగారి భార్య అంటే అప్పారావుగారికి అమితమయిన ప్రేమ. ఎవరి భార్యమీద ఎవరికి మాత్రం ప్రేమ ఉండదూ ? అని సూటిగా ప్రశ్న వేయచ్చు. కాదనను. తప్పక ఉంటుంది. అయితే అప్పారావుగారిది మోతాదు మించిన ప్రేమ. ఆవిడ కోరినది కాదనడు.

ఆవిడగారికి వారపత్రికలంటే అమితమయిన ప్రేమ—నల్లులకి రక్తం అంటే ఉన్నంత ప్రేమన్నమాట ! లేనిదానికోసం దమ్మిడీ ఖర్చుపెట్టకుంటే ఆవిడగారి కోర్కె తీర్చాలని అప్పారావుగారి తాపత్రయం. ఎందుకంటే ఆయన దృష్టిలో ఏ వస్తువయినా కొంటే, అది ఇంటిల్లిపాదికీ ఉపయోగపడాలి. అందుకే ఆయన సిగరెట్లు కొనడు; పార్టీలిస్తే తాగుతాడు.

ఆయనకి మాగజైన్లు పట్టవు. అందుకే సుబ్బారావుని పట్టాడు.

"ఇవ్వాళ పత్రిక వస్తుంది కదండీ? ఆఁ" .... "సీరియల్ ఏమయిందో ?" అనేది అప్పారావుగారి భార్య—లాంగ్ షాట్‌లో సుబ్బారావుని పత్రికతో చూసి—భర్త నుద్దేశించి.

ఆయన కూడా సుబ్బారావుని వరండాలోకి రానిచ్చి, "ఎందుకు, మన సుబ్బారావు దగ్గరుంది కదూ—ఒక్కసారి అడిగి చదివిస్తే పోలా ! ఏమంటావు సుబ్బారావు ?" అనేవాడు.

సుబ్బారావు బిక్కచచ్చిపోయి "మరే, పోతుందండీ" అందామనుకుని, ఒక ఆవిడ అడిగితే లేదనడమా, అని "చదివి ఇవ్వమనండి" అని ఇచ్చేసి లోపలికి వెళ్ళి భోరున ఏడ్చేవాడు.

రెండోరోజున అతని చేతికి వచ్చేది పత్రిక—నలిగిపోయి.

అప్పున్నవాళ్లకి కాబూలీవాలాని చూస్తే ఎం భయమో సుబ్బారావుకి అప్పారావుగార్ని చూస్తే అంత భయం. సైకిల్ లైసెన్సుని తప్పించుకునేందుకు సందులెమ్మట తిరిగినట్టు ఒక్కోసా దొడ్డిగుమ్మం గుండా వచ్చేందుకు ప్రయత్నిం వాడు. ఆ సంగతి ముందుగానే ఊహించిన శ్రీము అప్పారావు అది కాస్తా గడియవేసేవారు.

ఇలా హోరాహోరీగా సాగిపోతుంటే ఒ వాడు సుబ్బారావుకి ఒక 'బ్రిలియంట్ అయిడియా' వచ్చింది.....

పాత పత్రికల్లో తనకి దారుణంగా నచ్చి కథలు—నవ్వొచ్చేవి, భోరున ఏడ్పించేవి, రొమా న్సువి—మచ్చుకొకటి చొప్పున ఏరాడు. ఒక పెట్టె సిగరెట్లు కొన్నాడు.

ఆదివారం రానిచ్చి, అప్పారావుగార్ని పట్టుకున్నాడు. అప్పుడే ఆయన కంట్రాక్టరు పంపిం చిన చక్కెరకేళి గెలని భార్యతో పంచుకుని బయట కొచ్చాడు.

"చూడండి సార్! ఈ మధ్య రోజుల్లో మనవాళ్లల్లో పేపరు చదువుతున్నవాళ్లు తెగ పెరిగిపోతున్నారు. అందువలననే రానురాను వాటి అమ్మకం పెరిగిపోతోంది. అదే విధంగా ఈ వారపత్రికలు కూడాను. మనవి ఆలిండియా స్థాయిలో పోటీ చేస్తున్నాయట ! దీనికి కారణం ఏమంటారు ?"

పడక కుర్చీలో పడుకుని తాపీగా వింటున్న అప్పారావుగారు "పనిలేనివాళ్లు ఎక్కువయ్యారన్నమాట మనలో" అన్నారు.

సుబ్బారావు గతుకుమన్నాడు. 'బిగినింగ్' బాగుండ

లేదు కాబోలు అని భయపడ్డాడు. గభాలున జేబులోంచి సిగరెట్టుపెట్టె తీసి 'ఇదుకోండి, మావాళ్ళకు టుబాకో కంపెనీ ....''

మాట పూర్తికాకుండానే దాన్ని ఆయన స్వాధీన పరచుకున్నారు.. ఒకటి అంటించి పొగ వదిలి "చెప్పావుకాదు ఇన్నాళ్ళూ .... ఆ! ఏమిటంటున్నావు? పత్రికల విషయం కదూ—'' అన్నాడు.

"మరేనండి. వీటిలో కథలూ, రాజకీయాలు, సినిమాలు, వనితాలోకం అన్నీ ఉండి, అన్నిరకాల పాఠకుల్నీ ఆకట్టుకుండటున్నాయండి. చక్కని బొమ్మలు వేస్తున్నారు. అందుకే రాను రాను అమ్మకం పెరిగిపోతోంది. కథలు కూడా చాలా మంచివి ఉంటాయండి. మనవాళ్ళు ఏ ప్రాంతం వాళ్ళకి తీసిపోరంటే నమ్మండి. ఇంగ్లీషు మాగజైన్లలో తెలుగు కథలు అనువాదంచేసి వేసుకుంటున్నారు తెలుసా ?''



"అరే బాపురే! అమ్మాయికోసం కొన్న
ప్యారీ మిఠాయిలు
చాలామటుకు తినేశాను!''
ప్యారీ మిఠాయిలు అనివార్యమైనవి. ప్రతీవారు అభిలషిస్తారు.
రుచికరమైనవి, పుష్టికరమైనవి.
రుచికరమైన ఈ రకరకాలను కొనండి } లెమన్ బార్లీ కోకోనట్సు
జింజర్ కాఫ్స • మిల్క్ టాఫీ
హెల్త్ ఫ్రూట్సు
ప్యారీ అవునో కాదో గమనించండి రాపర్ మీద పేరు ఉంటుంది
Parry's
తయారీ : ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.
IWT/PRS/1987

"తెలియదు'' అన్నారు అప్పారావుగారు.

"ఉదాహరణకి మీకు అందు మూడు కథలు వినిపిస్తాను చూడండి ......''

రెండు విన్నాక అప్పారావుగారు లేచి కూర్చుంటూ "మనవాళ్ళు కూడా బాగానే రాస్తున్నారోయ్ పాపం! ఏదీ, అవన్నీ ఇలా ఇవ్వు.'' అని పుచ్చుకున్నారు. సాయంత్రందాకా చదువుతూనే ఉన్నాడు.

సుబ్బారావు ఆనందానికి అవధులు లేవు. పక్కింటి అమ్మాయి తన చూపును తీర్చేసి, పైన చిరునవ్వు కూడా నవ్వినంత ఆనందపడిపోయి నేరుగా సినిమాహాల్లో కెళ్ళాడు. అప్పారావుగారికి కూడా మాగజైన్లమీద ఉత్సాహం కలిగించ గలిగాడు తను. ఇప్పుడు వాళ్ళ ఇంట్లో ఒక పత్రిక కొంటే ఇద్దరు చదువుతారు కాబట్టి ఆయన తప్పకుండా కొంటాడు. తను తనదయినదాన్ని హాయిగా చదువుకోవచ్చు.

మరుసటి ఆదివారం పత్రిక కొనుక్కొని శీఘ్రగా లోపలికి నడిచి వచ్చాడు సుబ్బారావు. అప్పారావుగారు వరండాలో నిలబడి ఉన్నారు.

"పత్రికలు వచ్చేశాయండి'' అన్నాడు నవ్వుతూ సుబ్బారావు — ఆమాట వినగానే సైకిలేసుకుని బజారు పరుగెడతాడన్న ధైర్యంతో నమ్మకంతో!

"అవునోయ్, అందుకోసమే — నువ్వొస్తావని ఎదురుచూస్తున్నాను. కొత్తగా ఆ సీరియల్ ఒకటి చదివించావా నా చేత —చస్తున్నా ననుకో సస్పెన్సుతో! ఏదీ, పత్రిక ఇలాగివ్వు'' అంటూ బిగుసుకుపోయిన సుబ్బారావు చేతిలోంచి — జేబులోంచి డబ్బులు తీసే ఒడుపుతో — పత్రిక లాక్కొని ఇంట్లోకి వెళ్ళిపోయాడు.

ఇదివరకట్లో ఆవిడ ఒక్కతే అయినప్పుడు ఒక్కరోజులో చదివి ఇచ్చేసేది పాపం. ఇప్పుడు మూడోరోజుకి గాని చేరడంలేదు సుబ్బారావుకి పత్రిక!

కాని ఈ పత్రికలు ఇచ్చి పుచ్చుకోవటాల్లో కేవలం అన్నీ ఇటువంటి సంఘటనలే కాదు. చాలా మధురమయిన అవకాశాలు కల్పించేవి కూడా ఉంటాయి. పూర్వకాలం నలుడు దమయంతిని ప్రేమించే రోజుల్లో పత్రికలు లేకపోవడం వలనవే హంస కాళ్ళు పట్టుకున్నారు. ఇది సుబ్బారావు అభిప్రాయం. అందుకు కారణం కూడా ఉంది.

వేటవలన లాభములు లేక కథాప్రారంభం :

సుబ్బారావు బామ్మగారితోబాటు బస్తీలో ఉండి దీపాలార్పి చదువు వెలిగిస్తున్నాడు సదరు ఇంటి కాంపౌండులో సుబ్బలక్ష్మి అనే అందమయిన అమ్మడు కనబడటమే సుబ్బారావు ఆ ఇంటిలోకి మకాం మార్చటానికి కారణం అంటారు కొందరు. ప్రాణస్నేహితుల దగ్గర లోపాయికారిగా ఈ నిజాన్ని ఒప్పుకున్నా, బయటికి మాత్రం అది కాదు కారణం—'తమరి ముఖం' అంటాడు.

ఏది ఏమైనప్పటికీ, బంతిపూల రథంలాంటి సుబ్బలక్ష్మి వీరి ఇంటి పక్క వాటాలో ఉండటం మాత్రం నిజం. ఆ అమ్మాయి సుబ్బారావు దగ్గర నుంచి వారపత్రికలు అప్పుచ్చుకుంటుందన్నది సత్యం. ఆ అమ్మాయి సుబ్బారావు కంటికి చాలా బావుంటుందన్నమాట నగ్నసత్యం. కాని ఆ అమ్మడిని సుబ్బారావు ప్రేమిస్తున్నాడన్నది ఇంకా నగ్నంకాని సత్యం.

అసలు అప్పారావుగారికి పత్రిక స్వాధీనపరచేప్పుడు సుబ్బారావు ప్రాణం గిలగిల — ఉన్న ఒక్క రూపాయి అప్పిచ్చినవాడు తన్నుకుపోతున్నంతగా, ఊళ్ళో అమ్మాయిలకి వేరే కాలేజీ పెట్టేస్తున్నా

లని విన్న కాలేజీ కుర్రాడిలా — తన్నుకోవటానికి కారణం సుబ్బలక్ష్మి.

గేటులోంచి వస్తున్న తన చేతిలోని వారపత్రిక కని (గేటులోంచి తను వస్తున్నాడు కాబట్టి తనతో పాటు తన చేయి కూడా వస్తుందని మనవి) "ఇంతలు కన్నులుండ" అన్నట్లు చూస్తున్న ఆడ పిల్లకి ఆ పుస్తకం కాస్త ఇచ్చేసి "ధన్యుడిని దేవీ" అనాలని ఎవరికుండదు చెప్పండి ?

కాని అప్పారావు అనే స్థానిక విలన్ ఈ సదవ కాశాన్ని సుబ్బారావుకి కలగనీయకుండా అడ్డు కుంటున్నాడు.

సుబ్బారావు—బాధ గ్రహించిన సుబ్బలక్ష్మి కూడా ఒక్కరోజు ఆగి, చెల్లెల్ని పంపుతుంది. "మా అక్కయ్య వారపత్రిక కావాలందండీ" అంటుంది పిల్ల. "పుస్తకం ఏం ఖర్మ! కావాలంటే నన్నూ పట్టుకుపో" అని విట్టేస్తాడు సుబ్బారావు. మొదటి సారి నవ్వింది కాని తరువాత నవ్వుకుంది ఆ పిల్ల.

కాని గోడకి ఆసింటూ నిలబడి ఈ మాటలు విన్న సుబ్బలక్ష్మి మాత్రం నవ్వుకోలేదు. ఆలోచన లని రేకెత్తించే 'హెవీ డైలాగు'లా తోచాయి ఆపిల్లకి ఈ మాటలు. అందుకే కొంచెం తీవ్రంగానే ఆలో చించసాగింది సుబ్బారావుని గురించి.

ఒక్కోసారి సుబ్బలక్ష్మి స్వయంగా తిరిగి ఇచ్చేది పుస్తకం. ఇస్తుంటే అడిగేవాడు సుబ్బారావు, ఫలానా కథని గురించి మీ అభిప్రాయం ఏమిటండీ ? అనో, లేక ఆయొక్క సీరియల్‌లో ఇలా వాళ్ళిద్దరూ ఇంట్లోవాళ్ళకి చెప్పకుండా లేచిపోవడం (క్షమించాలి, వెలితే లేచిపోవడం అనరుగా) బాగుంది కదండీ అనో !

ఇద్దరూ చాలాసేపు చర్చించుకునేవారు. అభిమాన రచయితలి పరస్పరం మార్చుకునేవారు. ఝుర్ఝూమారుతంగా సాగిపోతుండేవి వాళ్ళ సమావేశాలు. సాధారణంగా అవి కనుచీకటి పడుతున్న టైములో సుబ్బారావు స్నానానికి ఉపక్రమిస్తున్న ప్పుడు ఏర్పాటయ్యేవి. ఆ వేళప్పుడు ఇళ్ళల్లోని ముసలి జనాభా అంతా దేశంమీద పడేవారు పురాణాలకని !

సుబ్బారావు ధైర్యం చేయదల్చుకున్నాడు. ఆ విష యమే ఒకానొక చెలికాని చెవిన వేసి "అదీ సంగతి" అన్నాడు.

వాడు కొంచెం ఆశ్చర్యపడుట నభినయించి "ఏమంత బాగుంటుందిరా ఆ అమ్మాయి ? ఆట్టే ఉన్నవాళ్ళూ కూడా కాదు. పైగా నీకు మీ అత్తయ్యగారి అమ్మాయి నిస్తారుటగా" అన్నాడు మందలింపు ధోరణిలో.

సుబ్బారావుకి అతని మొదటి మాటకి ప్రాణం చివుక్కుమంది. ఇంకా అంటూనే ఉండటంతో "మనిషికి కాస్త ఈస్తటిక్ సెన్సుండాలి" అని సమాధానపరిచాడు. రెండవదానికి మాత్రం ఘాటుగా సమాధానం చెప్పదలుచుకున్నాడు వెంటనే ఫెళ్ళున నవ్వుతూ "పెద్ద విట్టు విన్నాను గురూ! ఇవ్వాళ. ఎవళ్ళు చెప్పారు మా అత్తయ్య కూతురు. విషయం పై నలుగురిలో "అది నా కూతురు" అని మా అత్తయ్యే చెప్పుకోదు తెలుసా ?" అని మళ్ళీ నవ్వి, అంతలో విచారం ముఖాన పులుముకుని "పాపం, ముఖం బాగానే ఉంటుంది కానీ గురూ! చాలా బలహీనమయిన మనిషి. అంతా కలిపి ఈ కాఫీ కప్పులో పట్టేస్తుందనుకో – అల్లా ఉద్దీన్‌లో రాకసుడిలా !" మళ్ళీ నవ్వుదామను కున్నాడు కాని, తను చెప్పినది అతిశయోక్తి అని తెలిసి ఉండటంవలన ఆ ప్రయత్నం విరమించాడు.

ఝుమ్మంటూ పాత పత్రికలు ముందేసుకుని అందులో ప్రేమలేఖలు గల కథలు వెతికి తీసి, వాటి అడుగుజాడల్లో ఒక బ్రహ్మాండమయిన ఉత్తరం రాశాడు సుబ్బలక్ష్మికి. వారపత్రిక కోసం సుబ్బ లక్ష్మి — చెల్లెలు రాగానే ఈ ఉత్తరం కాస్తా అందులో పొందుపరచి పంపించేసి హమ్మయ్య అనుకున్నాడు.

అన్నమాటే గాని, గుండె మాత్రం ఆగనన్నా ఆగు తాను; లేక పగులుతాను అని బెదిరించసాగింది. తను చేసినది తొందరపాటు పనేమోనని భయ పడ్డాడు. సుబ్బలక్ష్మి ఒప్పుకోకపోతే—ఒప్పుకోకపోగా వాళ్ళ నాన్నా—వాళ్ళకి చెబుతే! ఒకవేళ ఒప్పుకున్నా తను నాన్నగారికి ఈవార్త చెవిన వేయడం ఎలా? "డొక్కచీలికలు ...." అంటూ ఆయన ఉత్తరం రాస్తే భరించేదెలా? .... మర్నాడు బెజవాడలో బ్రహ్మాండమయిన ఇంగ్లీషు — పిక్చరు రిలీజవుతోం దని తెలిసి వెళ్లేందుకు డబ్బులేక బందర్లో చిక్కడ్డ కుర్రాడిలా, ఇల్లు దున్నేసి బయటికి పారి పోయాడు సుబ్బారావు.

ఆందోళన తగ్గేందుకని వాల్‌పోస్టర్లు బట్టీ పట్టేసి, కిళ్ళీ కొట్ల బయట తగిలించిన కాగితాల ద్వారా స్టూడియోలో ఫలానా తార, ఫలానా తారడు ఎలా ప్రవర్తించినదీ అర్థంచేసుకుని, ఇంటి గుమ్మం తొక్కిన సుబ్బారావు లోపలి దృశ్యం చూసి కొయ్యబారిపోయాడు—

సుబ్బలక్ష్మి చెల్లెలు అప్పుడే పత్రిక వాపస్ తీసుకొచ్చేసి "ఆయనేరి?" అంటుంటే సుబ్బా రావు—బామ్మ "నే విస్తానులేవే పిల్లా" అని ఆ అమ్మాయి చేతులోంచి తీసుకుని పేజీలు తిరగ వేస్తుంటే, అందులోంచి కవరు ఒకటి జారి పడు తున్న సన్నివేశం అది ! ....

ఒక్క దూకున దాన్ని స్వాధీనపర్చుకున్నాడు సుబ్బారావు.

"సుబ్బిగా! ఎవరురా రాసింది ఉత్తరం" అంది బామ్మగారు.

"ఇదా! బామ్మా, ... ఇది ...."

"సీతాలక్ష్మి రాసిందా ఏమిట్రా, చూడు సరిగా."

ప్రాణం లేచివచ్చింది సుబ్బారావుకి. ఆవిడ చెప్పిన శాల్తీ ఆవిడగారి మనుమరాలు—కూతురు కూతురన్నమాట !

"అవునే బామ్మా, సీతాలే రాసింది ....."

"చదువకుండా అలా లోపలికి పోతావేంరా ?"

"ఆఁ, ఆఁ! చదువుతున్నాగా ..... 'బామ్మగారి పాదపద్మములకు సీత నమస్కరించి వ్రాయునది. (తనకు తోచినదేదో పైకి చదివేస్తూ—సుబ్బలక్ష్మి రాసిన " .... మీరు ఎంతో ప్రేమతో రాసిన ఉత్తరం అందింది. నాకు అంతటి అదృష్టం కలి గించినందుకు కృతజ్ఞురాలిని. నేను మనసా ఏనాడో మీ దాన్ని .... " అనే మాటలు చదువుకుని పరవశమయిపోతూ "....ప్రేమిస్తున్నాను. త్వరలో."

సుబ్బారావు చదువుతున్న దేమిటో బామ్మగారికి అంతుపట్టలేదు. "ఏమిట్రా, అది ఎవర్ని ప్రేమి స్తోందిట ? "త్వరలో" ఏమిటి ?" అంది అను మానంగా. మనవడి వరస ఆవిడకేమీ నచ్చలేదు.

సుబ్బారావు తప్పు గ్రహించుకున్నాడు.

"అదికాదు బామ్మా, వాళ్ళాయన సీతాలక్ష్మితో

ఐ టెక్స్
బిందీ
కుంకుమ
అనేక ... లతో లభించును శాస్త్రీయరీతిగా చేయబడిన సువాసనగల కుంకుమ తిలకం.
అరవింద్ లేబరేటరీస్
పి. బి. నెం. 1115, మద్రాసు-17.
ప్రగతి ఏజెన్సీస్, విజయవాడ-1.


నారసింహ లేహ్యం
బంగారు చేరినది. మేహం, సవ్వాక, ... హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును 20 తు. డబ్బీ రు. 3-50
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును.
15 తు. డబ్బీ రు. 1-4-0; పోస్టేజి రు1-1-0 నమూనాలు, కాటలాగు ఉచితం.
పి. సి. పి. అండ్ కో.,
ఆయుర్వేద సమాజం, పెరిచేపి, నెల్లూరుజిల్లా



సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యముగ సంతాన మునకు అనుకూలముగ చేయును. అన్ని షాపుల్లో దొరకును. సీసా 2-8-0
కృష్ణా లేబరేటరి బెజవాడ

అన్నట్టు—నిన్ను దారుణంగా ప్రేమిస్తున్నాను అని"

"త్వరలో అంటుందేమిటి ?"

"ఓహో! అదా! భలేదానివేనే బామ్మా, దానికి డోకులు అనీ ఒస్తున్నాయిట. 'త్వరలో నీకు మునిమనుమణ్ణి ఇస్తాను, అని రాసింది !" ఫెళ్ళున నవ్వాడు సుబ్బారావు.

బామ్మగారు నవ్వలేదు సరికదా, మనవడివంక నిశితంగా చూసింది. "నీ కేమయినా మతి పోయిందేరా, లేక పెద్దముండని చేసి ఆడిస్తున్నారా —అది కాపరానికి వెళ్లి నెలన్నా కాలేదు ! ..... పైగా "బామ్మగారి" కి అని రాసిందేమిటి ? అమ్మమ్మనికదా—.... అసలేదీ ఆ ఉత్తరం ఇటివ్వు, నీ వేషాలు నా దగ్గరటరా—అన్నీ చూస్తూనే ఉన్నాలే భడవా! కానీ, మీ నాన్నకి రాసి ...."

హడావుడిగా వీధిలోకి 'ఫేడవుట్' అయిపోయాడు సుబ్బారావు

మూడోరోజున నాన్నగారి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. "అత్తయ్య నిన్ను చూడాలనుకుంటోందిట. 'సుబ్బిగాడు మా ఇంటికి వచ్చి మూడేళ్లయింది' అని రాసింది. కాబట్టి రేపు శలవల్లో బామ్మని ఇటు పంపేసి, నువ్వు అత్తయ్యగారింటికి వెళ్లవలసింది. వెళ్ళి, అక్కడ నాలుగు రోజులున్నాక ఇక్కడికి వద్దువుగాని ! వెధవ వేషాలు వేయక చెప్పినట్లు చేయి" అని రాశారు సుబ్బారావు నాన్నగారు.

ఇప్పుడు ఆ ప్రయత్నం మీదనే దిగాడు సుబ్బారావు. "ఇదేదో పూర్తిచేసుకుని ఇంటికెళ్లి అమ్మతో మెల్లిగా సుబలక్ష్మి విషయం చెప్పేసి ...."

"ఎవరూ అది ? సుబ్బులూ — అదేమిట్రా అలా పోతావు ? మనుష్యుల్ని మరిచిపోయావు. సరే ఇల్లు కూడా ...."

స్పృహలోకి వచ్చి, వెనక్కు తిరిగి ఇంట్లోకి వచ్చాడు సుబ్బారావు. "ఏం అత్తయ్యా, కులాసేనా! మావయ్యగా రేరీ?—పొలం వెళ్లారా ? ఆఁ ఏమిటి కబుర్లు — సుబలక్ష్మి బాగుందా ?" ఏకధాటిగా పరామర్శ చేసేశాడు సుబ్బారావు.

"సుబ్బలక్ష్మి ఎవరురా—నీకు ...." అంటూనే ఆవిడగారి దగ్గిరగా వచ్చి సుబ్బారావు—ఒళ్లు తాకి చూసి "జ్వరం ఏమీ లేదే!" అని ఆశ్చర్యపోయింది.

సిగ్గుపడిపోయాడు సుబ్బారావు తన పొరపాటుకి.

"నువ్వు నన్ను సుబ్బులు అన్నావు. దాని పేరు మీనాక్షి. రెండూ కలిపి—ఏదీ చూశావు" నవ్వుతో తంగారుగా తప్పుకున్నాడు.

"అమ్మాయి మీనాక్షీ, బావకి కాళ్లకి నీళ్ళు పట్టుకురా !" అని కేకేసింది సావిత్రమ్మగారు.

సుబ్బారావు కిదంతా చాలా బాధాకరంగా ఉంది. ఇప్పుడు ఇష్టమున్నా లేకపోయినా దాన్ని పలకరించాలి. అదేమో అతన్ని చూసి సిగ్గుపడిపోతుంది కాబోయే మొగుడన్న భ్రాంతితో! దాని కేం తెలుసు తనకోసం సుబ్బులక్ష్మి-'ఏ గ్రేట్ బ్యూటీ'—వెయిట్ చేస్తోందని !" దగ్గిరవుతున్న పాదాలని చూస్తూనే ఆలోచనలు ఆగిపోయాయి.

చక్కటి పాదాల్ని కావలించుకుని పట్టీలు వాటిని ముద్దు పెట్టుకుంటూ గుర్రపుజూలులా ఎగిరిపడుతున్న పట్టు జరికిణీ, కుచ్చెళ్లని ఎత్తి పెట్టుకున్న అతి నాజూకయిన చేయి—దానిమీద



ఉన్నాయా లేనా అన్నట్లున్న బంగారపు గాజులు' పచ్చగా కళ్ళని కట్టేసేట్టు జాకట్టుకి, వోణికి మధ్యగా అగపడుతున్న నడుము ..... ఖంగారెత్తిపోయి గబుక్కున తలెత్తి చూశాడు.

దిగ్భ్రాంతు డయిపోయాడు !

ఎవ రీ సుందరి?—ఎన్ని జన్మల తపః ఫలితం ఇంత అందాన్ని ఇంత దగ్గిరగా చూడగలగడం! అవి కళ్ళు కావు; నిజంగా చేపపిల్లలే! అది నుదురు కాదు; పాలరాయి ! అది ముక్కు కాదు; సంపెంగ పువ్వు ! అది నోరు కాదు చిన్న సున్నా ! అవి బుగ్గలు కావు; పాలబుడగలు ! ... తను మనిషి కాదు; ఉట్టి వెధవ.

"నీళ్లు తీసుకోవేం బావా !" అని మెత్తగా నవ్వింది మీనాక్షి.

"అలా చూస్తావేంరా, మన మీనాక్షి ! ఎప్పుడో మూడేళ్లయింది నువ్వు చూసి" మేనల్లుడి బాధ గ్రహించి తృప్తిగా నవ్వుతూ లోపలికి వెళ్లిపోయిందావిడ.

అబ్బాయి గుర్రాల పెంపకంలో ఆరితేరినవాడు ఓసారి యుద్ధంలో చేరదామని వెళ్లాడు. డాక్టర్ "ఏవి బాబూ? పళ్లేవీ చూద్దాం?" అన్నాడు.

"బాగానే ఉంది. నేను గుర్రాన్ని అనుకున్నారా?" అని అడిగాడు అబ్బాయి.

రమణి (పెండ్యాల)

సగం పాంటుమీదే బోర్లించుకున్నాడు చెంబుని.

"టవలు నా భుజంమీద ఉంది తీసుకో !" అంది, పుస్తకాలు చూడటంలో నిమగ్నమయి ఉన్న మీనాక్షి.

వణికే చేతులతో తీసుకున్నాడు.

"అబ్బ! ఇన్ని పుస్తకాలు తెచ్చుకున్నావెందుకు బావా ?"

వీణలు మాట్లాడును అనుకున్నాడు సుబ్బారావు.

"మాట్లాడవేం బావా ?"

"ఏమిటి ?"

"ఇన్ని పుస్తకాలు తెచ్చావెందుకు అని అడుగుతున్నాను."

"నీ కోసమే !"

నవ్వింది మీనాక్షి.

మల్లెలు విచ్చుకున్నాయి అనుకున్నాడు సుబ్బారావు.

"నా కోసమా, లేక మా ఊళ్లో తోచదన్న భయంవలనా ?"

"నువ్వుండగా నాకు తోచకపోవడమేం ఖర్మ ?"

"మాటలు నేర్చావే !"

"నువ్వే నేర్పుతున్నావు."

"మరే, పాపం!" అని నవ్వి, అతను పట్టుకొచ్చిన పుస్తకాలన్నీ పుచ్చుకుని లోపలికి దారితీసింది.

"హంసలు నడవటం ఇన్నాళ్లకి చూడగలిగాను" అన్నాడు సుబ్బారావు ధైర్యం పుంజుకొని. ఎంతగాకపోయినా స్వంత అత్తయ్య కూతురు; పైగా ఇన్నాళ్ళు తనే ఇష్టపడలేదు కాని, అది పుట్టినప్పటినుంచి "సుబ్బుకి భార్యగానే చలామణి అవుతోంది." తనే గుడ్డివాడు; ఇంత అందాన్ని చేతి ముందుంచుకుని ......

"అయితే నువ్వు మానస సరోవరంలో ఉన్నావన్నమాట" నవ్వింది ఫకాలున మీనాక్షి.

"అబ్బ! నేలనిండా ఎన్ని ముత్యాలు రాలాయో!"

వెనక్కి తిరిగి, "అయితే ఏరుకోరాదూ" అంది బుంగమూతి పెట్టి మీనాక్షి.

"నాకేం ఖర్మ, కురిపించే మనిషే నాదయినప్పుడు."

సిగ్గుపడి "ఛీ, పో" అంది మీనాక్షి.

"పోదాం కలిసే !—అందుకే వచ్చాను" అన్నాడు.

స్నానం చేస్తున్నంతసేపూ ఆలోచనలు స్వర్గంలోనే ఉన్నాయి. ప్రతి నిముషానికి ఆశ్చర్యపడి లేస్తున్నాడు. అప్పుడలా బక్కగా ఉన్న మీనాక్షి ఇప్పుడు ముద్దబంతిపూవులా ఎంత బాగుంది ! తనెంత అదృష్టవంతుడు! ఇంటికి వెళ్లగానే నాన్నగారు "ఏరా, వెధవ్వేషాలు వేయక మీనాక్షిని చేసుకుంటావా, లేక ...." అనగానే తను సవినయంగా "మీ ఇష్టం నాన్నగారూ, నా కభ్యంతరంలేదు" అంటాడు. తరువాత .... నీళ్ళు చుర్రుమన్నాయి.

భోజనం చేస్తున్నంతసేపు అత్తయ్యమీద బోలెడు కోప్పడిపోయాడు సుబ్బారావు. మీనాక్షి ఎక్కడా అగపడదు. రాకరాక వచ్చాడు కదా తను; మీనాక్షికి, తనకి కలిపి వడ్డిస్తే ఏంపోయిందో ఈవిడకి అని. "తెలియదు; పాతకాలం" అని సమాధానపడ్డాడు.

భోజనం అయిందనిపించి చేయి కడుక్కుని లేచాడు.

"మీనాక్షీ, బావకి వక్కపలుకివ్వు" కేకేసింది.

ఒళ్లంతా కళ్లతో చూశాడు సుబ్బారావు—గదిలో తను తప్ప మరెవరూ లేరు. మీనాక్షి రాగానే చేయి పట్టుకోవాలని రెడీగా ఉన్నాడు.

కాని లోపలికి వచ్చిన మీనాక్షి ముఖం చూసి, గతుక్కుమన్నాడు !

ముఖంలో స్పష్టంగా కోపం కనబడుతోంది. కొద్దిగా ఏడ్చిన లక్షణాలు కూడా ఉన్నాయి—కళ్ళు, బుగ్గలు తడిసి ఉన్నాయి. ముక్కు ఎర్రబడింది ! .... వక్కపొడి డబ్బా బల్లమీద పెట్టి గిరుక్కున వెనక్కి తిరిగింది.

ఎలాగో ధైర్యం చేసుకుని చేయి పుచ్చుకోబోయాడు సుబ్బారావు. ఒక్కసారి విదిల్చేసింది మీనాక్షి.

"మీనాక్షీ !" అన్నాడు ఆశ్చర్యంగా.

"చాల్లే, ఆడిన నాటకాలు చాలు. నీ మాయ మాటలకి మోసపోయేదాన్ని కాను." అని విసవిస నడిచి మేడమీదికి వెళ్లిపోయింది.

ఖంగారుపడిపోయాడు సుబ్బారావు. తన కలల వెన్నెల కరిగిపోయింది. గబగబా ఆమెను వెంబడించి మేడమీదికి వెళ్లాడు—

"ఏమిటి మీనా—నే చేసిన అపరాధం ఏమిటో చెప్పు. నా తప్పు దిద్దుకునేందుకు మనస్ఫూర్తిగా ప్రయత్నిస్తాను. నన్ను మాత్రం నీ ప్రేమకి దూరం చేయకు—అది భరించలేను." అన్నాడు

బాధగా.

"మాటలు నేర్చిన మనుషులు ఎన్నయినా అనగలరు."

"ఏమిటి నే చేసిన తప్పు? చెప్పకపోతే నామీద ఒట్టే!" అతని కంఠం ఒణికింది. కళ్లు ఆర్ద్రమయ్యాయి.

మీనాక్షి అతనివంక చూసి "ఏమీ ఎరగనట్టు!" అంది.

"దైవసాక్షిగా తెలియడంలేదు; నువ్వు చెప్పేదేమిటో! నాకు తెలిసినదల్లా ఒక్కటే—నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నా నన్నది. నీకోసం ఏం చేయమన్నా చేస్తాను!"

"అయితే మరి దీని అర్థం ఏమిటి?—ఇందాక నువ్వు తెచ్చిన పత్రికలో ఉంది" అని గబాలున జాకెట్టులోంచి తీసి ఒక ఉత్తరం అతనిముందు పడేసింది.

స్తంభించిపోయాడు సుబ్బారావు. భూమి గిర్రున తిరిగిపోయింది. అది సుబ్బలక్ష్మి తనకు రాసిన ఉత్తరం.

"ఏమంటావు దీని విషయం?" రెట్టించింది మీనాక్షి.

అనాలోచితంగా తను తొందరపడినదాని ఫలితంగా అమూల్యమయినదాన్ని పోగొట్టుకుంటున్నాడు. స్వర్గ సౌఖ్యాన్ని చేజేతులా వదులుకొంటున్నాడు. ఎన్ని అబద్ధాలయినా సరే ఆడి, ఒక్క ఇల్లు నిలపమన్నారు. తనూ ఆడతాడు—ఒక్కసారి. కాని, ఎవరి కొంపలూ తీసేందుకు కాదు. తన కొంప నిలుపుకునేందుకు. మీనాక్షిని తనదాన్ని చేసుకునేందుకు. మీనాక్షి తనది కానినాడు బ్రతుకు అంధకారబంధురం.

ఒక్కసారి ఫెళ్ళున నవ్వాడు సుబ్బారావు. తెల్లబోయింది మీనాక్షి.

"ఓ! మై డియర్ గర్ల్! ఈర్ష్య ఆడదాని సొత్తు అన్నమాట ఋజువు చేశావుకదే నా బంగారు బొమ్మా ...."

"పైత్యం ఎక్కిందా ఏమిటి బావా?"

"చెబుతాను విను. ఆ ఉత్తరం నువ్వనుకున్నట్లు నీకు పోటీదారు రాసింది కాదే నా చిట్టితల్లీ. నేను రాస్తున్న కథల్లో హీరోయిన్ హీరోకి రాసినది. అంతక్రితం వాడిచేత ఆ అమ్మడికి రాయించాను. ఆ పిల్ల అబ్బాయికి రాయకపోతే వాడు ఏడ్చేయడూ! అందువలన ఇందాక రైల్లో కూర్చుని సుబ్బలక్ష్మి—అంటే మా కథానాయకి — తన ప్రియుడికి రాసిన జవాబు రాశానన్నమాట."

ఆశ్చర్యంతో పెద్ద కళ్లని మరీ పెద్దవి చేసి "అయితే నువ్వుకూడా కథలు రాస్తావా బావా?" అనడిగింది మీనాక్షి.

అప్పటి ఆమె అందానికి ముగ్ధుడయిపోయాడు సుబ్బారావు. తను గండం గడించాడు ఇహ భయం లేదు.

"అవునండీ, రాణిగారు! 'కామిని' అనే పేరు ఎప్పుడయినా చూశారా పత్రికలో?"

మరి ఆశ్చర్యపోయింది మీనాక్షి — "అంటే నువ్వనేది ....." ఏ

"ఎక్జాక్ట్లీ మై డియర్! ఆ కామిని నీ భవ్యత్ భర్త. దేవుడి — సారీ, పతిదేవుడికి కలం పేరు—అంటే పెన్ నేమ్."

నిలబడిపోయింది. మీనాక్షి తరువాత తేరుకుని ఫక్కున నవ్వి "భలేవాడివే బావా, చెప్పావుకావు ఇన్నాళ్లు! నాకు 'కామిని' కథ అంటే చాలా ఇష్టం. నువ్వే 'కామిని' అని తెలుస్తే మా ఫ్రెండ్సందరికీ చెప్పి నిన్ను చూపించి నేను గర్వపడేదాన్ని! అబ్బ! ఎంత బాగా రాస్తావు బావా."

అపాయం తప్పిపోయినందుకు ఆనందపడి గాఢంగా నిట్టూర్చాడు సుబ్బారావు. తనకి కూడా దారుణమయిన 'బ్రెయి'నంది—

"అయితే బావా, వచ్చే వారం నీ కథ పడుతుందని రాశారు — ఏం కథేమిటి?" అంది నవ్వుతూ మీనాక్షి.

దెబ్బతినేశాడు సుబ్బారావు. "ఎందులో వేశారు?"

"అదే, వారపత్రికలో చివర వేశారులే; వచ్చే వారం 'కామిని' గారి కథ చదవండి అని. ఏం కథ బావా, అది?" గోముగా అడిగింది అతని భుజం మీద ఆనుకుంటూ.

తేలిపోయాడు సుబ్బారావు. "దాని పేరు 'అందిన అమరలోకం.' కథ బాగుంటుందిలే తప్పకుండా చదువు ......"

గబుక్కున అతనికి ఎడంగా జరిగింది మీనాక్షి. ఖంగారుపడి, ఏమిటన్నట్లు చూశాడు సుబ్బారావు.

పత్రికలో ఒక ప్రకటన:

"ఉదయం మా క్యాంప్ వీధిలో మా అయిదేళ్ళ "బుజ్జి"కి కుక్కపిల్ల నిచ్చి, వాడి సైకిలు తీసుకున్న వారు దయ చేసి ఆ సైకిల్ను తెచ్చి యిచ్చేస్తారా?"

"ఏమోయ్ సుబ్బారావు, ఎన్నాళ్లకి మామీద దయ కలిగింది! ఆఁ భోజనం చేశావా—గుడ్. ఇప్పుడే అలా బయటకి వెళ్లి వస్తా ..... అన్నట్లు అమ్మడూ, నీ కథ పడుతుందని వేశారు వాళ్లు మొన్న నాకు వినిపించిందేనా? సుబ్బారావు, మన మీనాక్షి కథలు రాస్తుంది తెలుసా? — ఎలా తెలుస్తుందిలే, చక్కగా పేరు దాసుకోవే తల్లీ! అంటే 'కామిని' ఓ—శాకినీ, ఢాకినీ అన్నట్టు. నువ్వన్నా చెప్పు" అంటూ మెట్లు దిగి వెళ్లిపోయా రాయన.

సుబ్బారావు శిలయిపోయాడు.

మీనాక్షి కిలకిల, గలగల నవ్వుతోంది, సెలయేరులా. కొంతసేపు అలా గడిచాక, మీనాక్షి నవ్వాపేసి "ఎందుకు బావా అలా అబద్ధం ఆడావు?" అనడిగింది లాలిస్తున్నట్లు.

కాని శిల కదలలేదు.

"ఎవరు సుబలక్ష్మి? — నువ్వు కథలు రాయడమేమిటి—ఇన్ని అబద్ధాలు ఆడవలసినంత రహస్యం ఏమిటి?"

శిల కొద్దిగా కదిలింది కాని, ఇంకా నోరు రాలేదు.

అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి, "చెప్పవు బావా?" అంది.

శిల కరిగిపోయింది.

"నీకోసం—నీ ప్రేమకోసం. ఆ సుబ్బలక్ష్మిని సమాధానం రాస్తే అంత అదృష్టవంతుడు లేడనుకున్న మాటా వాస్తవమే. ఇదంతా నిన్ను చూడనప్పటి విషయం. చూసినా, మూడు సంవత్సరాల క్రిందటి నీ రూపం గుర్తున్నప్పటి విషయం. కాని ఇప్పుడో నా హృదయంలో ఎక్కడ చూసినా నీ రూపే! నాలోని రక్తం ప్రతి బిందువు స్మరించేది నీ పేరే! కాని ఏం, లాభం, నువ్వు నన్ను క్షమించవని నాకు తెలుసు. నువ్వు లేని నా ఇహా బ్రతుకు వృధా అని కూడా నాకు తెలుసు. అందుకని ఇక్కడితో నా జీవితానికి స్వస్తి పలుకుతాను. నువ్వయినా సుఖపడాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను" అంటూనే టేబుల్‌మీద నున్న కత్తి తీసి, ఆమెముందు మోకాలుదండ వేసి, గుండెలకి సూటిగా పట్టుకున్నాడు. "నా కోసం మా బావ ప్రాణం కూడా వదిలాడు" అనే విషయం ప్రతి యేడూ కనీసం ఈరోజు నయినా జ్ఞాపకం తెచ్చుకో—"

పొంగివస్తున్న నవ్వుని నియంతలా పెదిమల చాటున దాచేసి—"కత్తి పదున్ది బావా! చేయి తెగుతుంది" అంది మీనాక్షి.

"పరవాలేదు. పిడి ఉందిలే" అన్నాడు సుబ్బారావు కత్తివైపు చూసి.

ఫకాలున నవ్వేసింది మీనాక్షి. తెల్లబోయి నిలబడ్డాడు సుబ్బారావు.

"నువ్వేం చేసినా హడావుడిగానే చేస్తావు బావా! ఇదివరకేమో మీనాక్షిని చస్తే చేసుకోను అని భీష్మించావు. ఇప్పుడు నాకోసం ఆత్మహత్య అంటున్నావు. అందుకే నీ కేం కావాలో తెలియక, నీతో బాధలు పడలేక మామయ్యావాళ్లు—వాళ్ళకి తోచింది చేసేస్తున్నారు."

"అంటే?" అన్నాడు ఆశ్చర్యంగా సుబ్బారావు.

"అయ్యా! ప్రేమికుడుగారూ! తమరి తండ్రిగారు మా తండ్రిగారికి ఉత్తరం రాశారు ముహూర్తం వగయిరా అతి త్వరలో ఏర్పాటు చేయమని. దానికి మీరు ఒప్పుకోకపోతే మీ డొక్క చింపే బాధ్యత తనదే ననీను. ఆ విధంగానే ఇవ్వాళ్టికి పద్నాలుగవరోజు రాత్రి ఎనిమిది గంటలకి మిమ్మల్ని మా నాన్నగారు కాళ్లు కడిగి అల్లుడిగ చేసుకోబోతున్నారు. మంగళం మహత్ వామ్మయ్య"

"ఏమి—నిజమే—గుడ్‌గాడ్! పాపం దేవుళ్ళు మంచివాళ్లే సుమీ! ఎటొచ్చీ మంచి కాని దానికి నువ్వేకత్తవే—దానికి శిక్ష ...."

"ఇస్స్, అమ్మ వస్తోంది—" అని నేరుగ అతని చేతుల్లోంచి తప్పించుకుంది మీనాక్షి.

"ఒరేయ్ సుబ్బులూ, నువ్వు తెచ్చిన పత్రిక పక్కింటివారమ్మాయికి కావాలిట్రా" అంటూ వచ్చింది సావిత్రమ్మగారు.

"ఆ బల్లమీద ఉంది పట్టుకెళ్లమను—కావాలంటే అన్నీ పట్టుకెళ్లమను—ఇంకా కావాలంటే బల్ల కూడా పట్టుకెళ్లమను—ఇంకా కావాలంటే..."

అల్లుడి ప్రేలాపన అర్థంకాక తెల్లబోయి మీనాక్షివంక చూసింది ఆవిడ. సిగ్గుతో తల దించుకుని కళ్ళ చివర్లనుంచి సుబ్బారావు వంక చూసింది మీనాక్షి చిరునవ్వుతో.

కాని సుబ్బారావు అక్కడ లేడు; గాలిలో తేలిపోయాడు. ★